# జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
# వందల ఏళ్ల నాటి బావిలో పూడిక తీసివేత



**News Update** **June 2026**

**జలమే జీవం**

# పురాతన బావిలో పూడిక తీసివేత




**02-06-2026:** ఈ రోజు కంచరపాలెం హైవే ధర్మానగర్ వద్ద జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానికుల సహకారంతో జలమే జీవం కార్యక్రమంలో భాగంగా పురాతన బావిలో పూడిక తీసివేయడం జరిగింది, సుమారు 75 సంవత్సరాల క్రితం గ్రామస్తులు అందరూ కలసి తవ్వుకున్న బావి నేడు పట్టణీకరణ వేగంగా జరుగుతున్న నేపథ్యంలో బావి వాడుక మానేయడం వలన ప్లాస్టిక్ , పిచ్చి మొక్కలతో బావి నిండి పోవడంతో స్థానికుల విన్నపంతో జేడీ ఫౌండేషన్ స్థానికుల సహకారంతో పూడిక తీసివేయడం జరిగింది. త్వరలో చుట్టూ ఉన్న డాబాల పై వాన నీటిని బావి లోనికి మళ్ళించే ఏర్పాటు చేయడం జరుగును. కాలనీ సభ్యులు యర్రా నాయుడు గారు, మహిళలు మాట్లాడుతూ పురాతన బావికి జీవం పోసిన జేడీ ఫౌండేషన్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలిశెట్టి రాజు గారు, పిల్లల రవి గారు ఇతర కాలనీ సభ్యులు, జేడీ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.












**జలమే జీవం**

# పురాతన బావిలో పూడిక తీసివేత




PRGI.NO.APTEL/25/A5332



భారత్ స్పందన
BHARATH SPONDANA Telugu Weekly
తెలుగు వార పత్రిక



విలేకరులు కావలెను: 8333936819

## మరొక పురాతన బావికి పునర్జీవం

- 'జలమే జీవం' ప్రచారంలో జేడీ ఫౌండేషన్ ముందడుగు
- కంచరపాలెం పరిసరాల్లో చురుగ్గా సాగుతున్న పునరుద్ధరణ పనులు
- హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు



కంచరపాలెం,(భారత్ స్పందన)జూన్ 03 :ప్రకృతి ప్రసాదించిన సహజ జల వనరులను కాపాడుకుంటూ, భూగర్భ జలాల పెంపుదలే లక్ష్యంగా జేడీ ఫౌండేషన్ చేపట్టిన 'జలమే జీవం' కార్యక్రమం విజయవంతంగా ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా మంగళవారం కంచరపాలెం పరిసర ప్రాంతంలో నిరుపయోగంగా మారిన మరొక పురాతన బావికి ఫౌండేషన్ ప్రతినిధులు స్థానికుల సహకారంతో పునర్జీవం పోశారు.గతంలో గోపాలపట్నం ఎల్లపువాని పాలెంలో ఉన్న ఒక పురాతన బావిలో పూడిక తీసి, స్థానికులు, జేడీ ఫౌండేషన్ నిర్వాహకులు సంయుక్తంగా వర్షపు నీరు వృథా కాకుండా బావిలోకి చేరేటట్టుగా పైపులు నిర్మించి ఆ బావికి పునర్జన్మ అందించారు. అదే స్ఫూర్తితో ఇప్పుడు కంచరపాలెం పరిసరాల్లోని బావిని పునరుద్ధరించారు.




పట్టణీకరణ ప్రభావంతో కాలక్రమేణా వాడుక తగ్గి,ప్లాస్టిక్ వ్యర్థాలు, పిచ్చిమొక్కలు,చెత్తాచెదారంతో పూర్తిగా పూడిపోయిన ఈ బావిని శ్రమదానం ద్వారా నిర్వాహకులు ఆదర్శవంతంగా శుభ్రం చేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. కేవలం బావులను శుభ్రం చేయడమే కాకుండా, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పరిసర భవనాలపై పడే వాన నీటిని పైపుల ద్వారా నేరుగా ఈ బావుల్లోకి మళ్లించేందుకు (రూఫ్ టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్) ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.ఎన్నో ఏళ్లుగా మరుగున పడిపోయిన చారిత్రక బావులను గుర్తించి, వాటికి మళ్లీ జీవం పోస్తున్న జేడీ ఫౌండేషన్, జేడీ గ్రూప్ సభ్యుల సేవలను కాలనీ పెద్దలు, స్థానిక మహిళలు ప్రత్యేకంగా అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ పునరుద్ధరణ శ్రమదాన కార్యక్రమంలో కాలనీవాసులు, ఫౌండేషన్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.










**జలమే జీవం**

# పురాతన బావిలో పూడిక తీసివేత

**14-06-2026:** ఈ రోజు 89వ వార్డు విశాఖపట్నం యల్లపువానిపాలెం రామాలయం వద్ద జలమే జీవం కార్యక్రమంలో భాగంగా జేడీ ఫౌండేషన్ & స్థానికుల సహకారంతో పురాతన బావిలో పూడిక తీసివేత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సుమారు 80 సంవత్సరాల క్రితం తాగునీటి కోసం తవ్విన బావి ఈ రోజు ప్లాస్టిక్ వ్యర్థాలు, గాజు సీసాలు, బిల్డింగ్ వ్యర్థాలతో నిండిపోయిన బావిని స్థానికుల విన్నపంతో స్థానిక నివాసులు, జేడీ గ్రూప్ సభ్యులు ఎక్కువ మొత్తంలో పేరుకు పోయిన చెత్తను తొలగించడం జరిగింది. ఇంత వరకూ నగరంలో మూడు బావుల్లో పూడిక తీయడం జరిగిందనీ, వర్షపు నీటిని ఒడిసి పడదాం భూగర్భ జలాలను పెంపొందిద్దాం! అనే నినాదంతో జేడీ ఫౌండేషన్ పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు.

ఈకార్యక్రమంలో గొర్ల అప్పలరాజు గారు, లంకె అప్పలరాజు గారు, గవ్వ భాస్కర్ గారు, స్థానికులు మరియు జేడీ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.















# జలమే జీవం





PRGI.NO.APTEL/25/A5332
భారత్ స్పందన
BHARATH SPONDANA Telugu Weekly
తెలుగు వార పత్రిక


విలేకరులు కావలెను: 8333936819


## 80 ఏళ్ల కాలగర్భం నుంచి.. మళ్లీ 'జల'గర్భంలోకి!




## పురాతన బావిలో చెత్తను హరించి,ప్రాణం పోసిన జేడీ ఫౌండేషన్, స్థానికులు



గోపాలపట్నం(**భారత్ స్పందన**) జూన్ **14**: నగరంలోని భూగర్భ జలాల పరిరక్షణే ధ్యేయంగా 'వర్షపు నీటిని ఒడిసి పడదాం..భూగర్భ జలాలను పెంపొందిద్దాం!' అనే నినాదంతో జేడీ ఫౌండేషన్ విశేష కృషి చేస్తోంది. ఇందులో భాగంగా 89వ వార్డు పరిధిలోని యల్లపువానిపాలెం రామాలయం వద్ద ఉన్న సుమారు 80 సంవత్సరాల నాటి పురాతన బావి పూడికతీత కార్యక్రమాన్ని ఫౌండేషన్ ప్రతినిధులు,స్థానికులు సంయుక్తంగా చేపట్టారు. ఒకప్పుడు స్థానికులకు తాగునీరు అందించిన ఈ పురాతన బావి, కాలక్రమేణా ప్లాస్టిక్ వ్యర్థాలు,గాజు సీసాలు, భవన నిర్మాణ వ్యర్థాలతో పూర్తిగా నిండిపోయింది. దీనిపై స్థానికులు ఇచ్చిన విన్నపానికి జేడీ ఫౌండేషన్ తక్షణమే స్పందించింది. ఫౌండేషన్ సభ్యులు,స్థానిక నివాసితులు శ్రమదానం చేసి బావిలో భారీగా పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని, పూడికను విజయవంతంగా తొలగించారు.

ఈ సందర్భంగా జేడీ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. నగరంలో భూగర్భ జలమట్టాన్ని పెంచడమే లక్ష్యంగా 'జలమే జీవం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నగర వ్యాప్తంగా ఇప్పటివరకు మూడు పురాతన బావుల్లో పూడిక తీసి,వాటికి పునరుజ్జీవం పోశామని వెల్లడించారు. భవిష్యత్తులోనూ ఇలాంటి జల సంరక్షణ కార్యక్రమాలను మరిన్ని చేపడతామని పేర్కొన్నారు.అలాగే,బావి చుట్టుపక్కల నివాసాల పైకప్పులపై పడే వర్షపు నీటిని పైపుల ద్వారా నేరుగా ఈ బావిలోకి మళ్లించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. బావిలో మళ్లీ చెత్త వేయకుండా ఉండేందుకు పైన గ్రిల్‌ను ఏర్పాటు చేస్తామని,ఇందుకు స్థానికులు ఆర్థికంగా సహకరిస్తే త్వరలోనే ఆ పనులను పూర్తి చేస్తామని వెల్లడించారు. ఈ పూడికతీత శ్రమదాన కార్యక్రమంలో జేడీ ఫౌండేషన్ ప్రతినిధులు గొర్ల అప్పలరాజు,లంకె అప్పలరాజు, గవ్వ భాస్కర్, జేడీ గ్రూప్ సభ్యులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా



# 80-year-old well cleaned & restored

EXPRESS NEWS SERVICE
@ Visakhapatnam

AN 80-year-old well at Yellapuvanipalem in Ward 89 in Visakhapatnam was cleaned and restored on Sunday as part of a community-driven initiative aimed at promoting groundwater conservation and rainwater harvesting.

The desilting and cleaning work was undertaken under the "Jalame Jeevam" (Water is Life) programme by the JD Foundation with the support of locals. The well, located near the Rama Temple, was originally dug about eight decades ago to provide drinking water to the local community.

Over the years, it had become clogged with plastic waste, glass bottles, construction debris and silt, rendering it unusable. Responding to requests from residents, volunteers of the JD Foundation and local community members removed large quantities of accumulated waste from the well and its surroundings. Representatives of the foundation said the initiative forms part of a broader campaign to promote water conservation and groundwater recharge. They noted that this is the third well in the city to be restored by the organisation.

Foundation members stated reviving traditional water sources can play an important role in improving groundwater levels and creating awareness about the need to protect local water bodies from pollution and encroachment.

Several residents participated in the programme along with JD Foundation members, including Gorla Appala Raju, Lanke Appala Raju and Gavva Bhaskar. The organisers added similar activities would be taken up in other parts of the city to encourage community participation in water conservation efforts.



JD Foundation, with the support of local residents, restored an 80-year-old well at Yellapuvanipalem in Visakhapatnam on Sunday | EXPRESS


సాక్షి


ON HD

## బావుల్ని బాగు చేసి భూగర్భ జలాలను పెంచుదాం

గోపాలపట్నం: చెరువులు, బావులను బాగు చేసుకోవడం ద్వారా భూగర్భ జలాలను పెంచుకుందామని జేడీ ఫౌండేషన్ ప్రతినిధులు అన్నారు. భూగర్భ జలాల పెంపు కోసం ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా ఆదర్శనగర్‌లో బావిని ఆదివారం శుభ్రం చేశారు. బావిలో వ్యర్థాలు, రాళ్లను తొలగించారు. గత నాలుగు వారాలుగా ఫౌండేషన్ సభ్యులు, స్థానికుల సాయంతో చెత్తను తొలగించారు. బావి శుభ్రపడటం వల్ల వర్షాలు పడితే ఇందులోకి నీరు చేరుతుందని, దీంతో ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. ఇంటి యజమానులకు ఇంకుడు గుంతలపై అవగాహన కల్పించారు. ఎల్‌నినో ప్రభావం వల్ల భవిష్యత్తులో ఉప్పునీటితో సహవాసం చేయాల్సిన ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. ఈ పరిస్థితిని ఎదుర్కోవాలంటే ముందుగా మేల్కోవాలని, చెరువులను కాపాడుకోవాలని కోరారు. తాము చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆదర్శనగర్ ప్రాంత వాసులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



బావిలో వ్యర్థాలను తొలగిస్తున్న జేడీ ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు

# పురాతన బావిలో పూడిక తీసివేత



# జలమే జీవం






**12-06-2026**

జలమే జీవం కార్యక్రమంలో భాగంగా గతవారం కంచరపాలెం ధర్మానగర్ వద్ద పూడిక తీసిన బావిలోనికి వాన నీరు వడిసి పట్టే ఏర్పాటు చేయడం జరిగింది.





వార్షికోత్సవం

# జేడీ ఫౌండేషన్ 7 వ వార్షికోత్సవం



## వార్షికోత్సవం




# జేడీ ఫౌండేషన్ 7వ వార్షికోత్సవం

**10-06-2026:** ఈ రోజు జేడీ ఫౌండేషన్ 7వ వార్షికోత్సవం సందర్భంగా మారుతీనగర్ లో గల మారుతీ హరి హర దేవాలయం ప్రాంగణంలో జీవీఎంసీ సమకూర్చిన పనస, మహాగణ, మామిడి, సపోటా, పాల తదితర మొక్కలను ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో నాటడం జరిగింది. ముందుగా ఆలయ పరిసరాలలో స్వచ్ఛ భారత్ నిర్వహించి తదుపరి మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నారాయణరావు గారు, సెక్రటరీ వంశీ గారు, ఇతర సంఘు సభ్యులు, జేడీ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.



# వార్షికోత్సవం

# జేడీ ఫౌండేషన్ 7 వ వార్షికోత్సవం









## జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం



విశాలాంధ్ర-గోపాలపట్నం : మహా విశాఖ నగర 93వ వార్డ్ పరిధిలో మారుతీనగర్ లో గల మారుతీ హరి హర దేవాలయం ప్రాంగణంలో జీవీఎంసీ వారి సహకారంతో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా జేడీ ఫౌండేషన్ 7వ వార్షికోత్సవం సందర్భంగా పనస, మహాగణ, మామిడి, సపోటా, పాల, తదితర మొక్కలను ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో నాటడం జరిగింది ,ముందుగా ఆలయ పరిసరాలలో స్వచ్ భారత్ నిర్వహించి తదుపరి మొక్కలు నాటడం జరిగింది ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నారాయణరావు, సెక్రటరీ వంశీ గారు,ఇతర సంఘ సభ్యులు, జేడీ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

**రక్త దానం**

# ప్రపంచ రక్తదాతల దినోత్సవం

Join for Development
Bringing like minded together.. !



No.1 News App Telugu — Mundadugu News

## 62 ఏళ్ల వయస్సులో 62 సార్లు రక్తదానం

TG : మాజీ సీబీఐ జాయింట్ డైరెక్టర్ వి.వి. లక్ష్మీనారాయణ తన 62వ వయస్సులో 62వ సారి రక్తదానం చేసి సమాజానికి ఆదర్శంగా నిలిచారు. ప్రాణాపాయంలో ఉన్న ఎంతో మందికి తన రక్తాన్ని అందించి, సేవా కార్యక్రమాల్లో యువతకు స్ఫూర్తిగా నిలవాలన్నదే ఆయన ప్రధాన ఉద్దేశం. రక్తదానం అనేది సంఖ్యకు పరిమితం కాదని, మానవత్వానికి నిలువెత్తు నిదర్శనమని నిరూపించారు. అధికారంలో ఉన్నప్పుడు న్యాయానికి కట్టుబడి పనిచేసిన ఆయన.. సమాజంలో ప్రాణాలను కాపాడే ఇటువంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు.




**14-06-2026**

ఈ రోజు ప్రపంచ రక్తదాతల
దినోత్సవం సందర్భంగా
62వ సారి రక్త దానం చేసిన
ఫౌండేషన్ చైర్మన్
శ్రీ వి.వి. లక్ష్మీనారాయణ గారు

పర్యావరణం




# ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం

**05-06-2026:** ఈ రోజు ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా జేడీ ఫౌండేషన్, విశాఖపట్నం నిర్వహించిన కార్యక్రమాల వివరాలు

(1) Y2K Park, చాణుక్య నగర్, సుజాతా నగర్ వద్ద ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమంలో జేడీ ఫౌండేషన్ సభ్యులు పాల్గొనడం జరిగింది. పార్క్ ఆవరణలో బాదం, తురాయి, మహాగణ, సపోటా, కదంభం, తదితర మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెందుర్తి జోనల్ కమిషనర్ శ్రీ శంకరరావు గారు పాల్గొని పార్క్ ఆవరణలో మొక్కలు నాటి, వాటి సంరక్షణ కొరకు స్థానికులు దత్తత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో Y2K Park సంఘం సభ్యులు, ఎస్ ఎస్ కృష్ణ గారు, హార్టికల్చర్ డిపార్ట్మెంట్ రేవతి గారు, సచివాలయ సిబ్బంది, జీవీఎంసీ ఇతర సిబ్బంది మరియు జేడీ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.



(2) కంచరపాలెం హైవేలో గల గవర్నమెంట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజనీరింగ్ కాలేజీ ఆవరణలో జీవీఎంసీ వారు సమకూర్చిన మొక్కలు నాటడం జరిగింది,అనంతరం పర్యావరణ పరిరక్షణ సదస్సు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న GICE ప్రిన్సిపాల్ శ్రీ కే వి రమణ గారు మాట్లాడుతూ వాతావరణ మార్పులు అనుగుణంగా ప్రతీ ఒక్కరూ 10 మొక్కలు నాటి వాటి సంరక్షణ చేపట్టాలని కోరారు, ముఖ్యఅతిథిగా పాల్గొన్న CEO & సెక్రటరీ స్కిల్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ శ్రీ విజయ కుమార్ గారు మాట్లాడుతూ HPCL పర్యావరణ పరిరక్షణ కొరకు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ గతి విధి సంచాలకులు రంగాచార్యులు గారు, వనమాలి ఏం సరిత గారు, జేడీ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.



# పర్యావరణం






## ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం



## పర్యావరణం




# 19-06-2026: చైతన్య స్కూల్ పెందుర్తి వద్ద 2023, 2024 సంవత్సరాలలో జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులు నాటిన మొక్కలు ఏపుగా పెరిగిన దృశ్యం



**BEFORE**



**AFTER**

**పర్యావరణం**

# బాలాజీ హై స్కూల్ విద్యార్థులతో విత్తన బంతులు తయారీ









**29-06-2026:** ఈ రోజు పర్యావరణ పరిరక్షణలో భాగంగా జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోపాలపట్నం బాలాజీ ఇంగ్లీషు మీడియం హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులతో విత్తన బంతులు చేసే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందుగా విత్తన బంతుల ఆవశ్యకత, తయారుచేయు విధానం విద్యార్థులకు తెలిపి తదుపరి ఫౌండేషన్ సేకరించిన దేశీ విత్తనాలు చింత, కుంకుడు, తురాయి, గంగరావి, సీతాఫలం, సపోటా, మారేడు, కానుగ, బొప్పాయి తదితర విత్తనాలతో విత్తన బంతులు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ శ్రీమతి కే భాను గారు మాట్లాడుతూ విత్తనబంతులతో సామాజికవనాలు పెంచి, దానిలో విద్యార్థులను భాగస్వామ్యం చేయడం మంచి పరిణామం అని తెలిపారు. పిన్నమనేని శ్రీనివాస్ గారు మాట్లాడుతూ దేశ విదేశాలు సహితం విత్తన బంతులు అవశ్యకతను గుర్తించాయని, వీటిని కొండ ప్రాంతంలో, నదీ పరివాహక ప్రాంతాలలో వెదజల్లడం మంచిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంతో పాల్గొన్న విద్యార్థులతో పాటు పిజికల్ డైరెక్టర్ సంతోష్ గారు, ఎస్ వి లక్ష్మి గారు, ఇతర సిబ్బంది, జేడీ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.














పర్యావరణం

# బాలాజీ హై స్కూల్ విద్యార్థులతో విత్తన బంతులు తయారీ











సాక్షి

## విత్తన బంతులతో పచ్చదనం పరిరక్షణ



విత్తన బంతులతో పాఠశాల సిబ్బంది, జేడీ ఫౌండేషన్ సభ్యులు



విత్తన బంతులు తయారు చేస్తున్న విద్యార్థులు

గోపాలపట్నం: గోపాలపట్నంలోని బాలాజీ పాఠశాల విద్యార్థులు జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విత్తన బంతుల తయారీ కార్యక్రమంలో పాల్గొన్నారు. విత్తన బంతులు ఎలా తయారు చేస్తారు? మట్టిలో ఏం కలుపుతారు? విత్తన బంతుల వల్ల ఉపయోగాలేమిటి అనే విషయాలను ఫౌండేషన్ సభ్యులు విద్యార్థులకు వివరించారు. వర్షా కాలంలో కొండవాలు, అటవీ ప్రాంతాలు, బహిరంగ ప్రదేశాల్లో విత్తన బంతులు విసురుతారని, అవి వర్షాల్లో తడిసి విత్తులై మొలకెత్తుతాయని వివరించారు. తర్వాత చెట్లుగా ఎదుగుతాయని పిల్లలకు తెలిపారు. చెట్ల వల్ల పర్యావరణానికి మేలు కలుగుతుందని అవగాహన కల్పించారు. చింత, కుంకుడు, తురాయి, గంగరావి, సీతాఫలం, సపోటా, మారేడు, కానుగ, బొప్పాయి తదితర విత్తనాలతో బంతులు తయారు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె. హేమ, విశ్రాంత ఉపాధ్యాయుడు భూషణం, ఉపాధ్యాయురాలు ఎస్వీ లక్ష్మి, పీడీ సంతోష్, జేడీ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

PRGI.NO.APTEL/25/A5332
భారత్ స్పందన
BHARATH SPONDANA Telugu Weekly
తెలుగు వార పత్రిక
విలేకరులు కావలెను: 8333936819

## పర్యావరణ పరిరక్షణకు 'విత్తన బంతులు'

» జేడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల హరిత సంకల్పం » ఉత్సాహంగా పాల్గొన్న బాలాజీ హైస్కూల్ విద్యార్థులు

గోపాలపట్నం(భారత్ స్పందన),జూన్ 29: పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా,విత్తన బంతుల తయారీని ఒక ఉద్యమంలా చేపట్టాలని జేడీ ఫౌండేషన్ ప్రతినిధులు పిలుపునిచ్చారు.సోమవారం గోపాలపట్నంలోని బాలాజీ ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు 'విత్తన బంతుల తయారీ'పై ప్రత్యేక అవగాహన, శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మొదట విద్యార్థులకు విత్తన బంతుల ప్రాధాన్యతను, వాటిని మట్టి, జీవామృతంతో ఎలా తయారు చేయాలో






ప్రాజెక్ట్ రూపంలో వివరించారు.అనంతరం ఫౌండేషన్ సేకరించిన దేశీయ రకాలకు చెందిన చింత, కుంకుడు, తురాయి, గంగరావి, సీతాఫలం, సపోటా, మారేడు, కానుగ,బొప్పాయి తదితర విత్తనాలతో విద్యార్థులు స్వయంగా వేలాది విత్తన బంతులను తయారు చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రిన్సిపాల్ కే. హేమ మాట్లాడుతూ.. విత్తన బంతుల ద్వారా సామాజిక వనాల పెంపకానికి శ్రీకారం చుట్టడం శుభపరిణామన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో విద్యార్థులను భాగస్వామ్యం చేయడం వల్ల వారిలో చిన్నతనం నుంచే సామాజిక బాధ్యత, పర్యావరణ స్పృహ పెరుగుతాయని ఆమె కొనియాడారు.జేడీ గ్రూప్ ప్రతినిధి పిన్నమనేని శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచడానికి విత్తన బంతుల విధానం ఎంతో విజయవంతమైందని గుర్తుచేశారు. విద్యార్థులు తయారు చేసిన ఈ బంతులను రానున్న వర్షాకాలంలో కొండ ప్రాంతాలు, ఖాళీ ప్రదేశాలు, నదీ పరివాహక ప్రాంతాలలో వెదజల్లడం ద్వారా సులువుగా అడవుల శాతాన్ని పెంచవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ హరిత కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సంతోష్, ఉపాధ్యాయురాలు ఎస్.వి. లక్ష్మి, పాఠశాల సిబ్బంది, జేడీ ఫౌండేషన్ సభ్యులు మరియు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# జే.డీ. ఫౌండేషన్ అన్నవరప్పాడు శాఖ ఆధ్వర్యంలో రైతు పూజోత్సవం







**29-06-2026:** ఈ రోజు జే.డీ. ఫౌండేషన్ 8వ సంవత్సరం ఏరువాక పౌర్ణమి సందర్భంగా జే.డీ.ఫౌండేషన్ అన్నవరప్పాడుశాఖ పెరవలి మండలం, తుర్పు గొదవరి జిల్లా శాఖవారి ఆధ్వర్యంలో శ్రీ మాజీ సీ.బి.ఐ జే.డీ. లక్ష్మీ నారాయణ గారి ఆదేశాలు మేరకు పశ్చిమ గోదావరి ఇరగవరం మండలం, R.ఖండ్రిక గ్రామంలో రైతులకు సన్మాన కార్యక్రమం నిర్వహించి అనంతరం రైతులకు నూతన వస్త్రాలు, స్వీట్ బాక్స్ లు పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏమిటంటే ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతులు నాగలీ దున్నీ, పశువులకి పూజ చేసుకొనే సంస్కృతి పూర్వం నుంచి మన దేశంలో ఎప్పటినుంచో ఉంది. ఇలాంటి సంస్కృతిని రైతులకి గుర్తింపజేసి, రైతులను గౌరవించి మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకొనే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జే.డీ.ఫౌండేషన్ యొక్క ముఖ్య ఉద్దేశం. ఇలాంటి కార్యక్రమలు నిర్వహిస్తున్న శ్రీ అన్నవరప్పాడు జే.డీ.ఫౌండేషన్ శాఖకి రైతులు బందెల సుబ్బయ్య, గుద్దటి రాము, కానూరి ఆంజనేయులు, కానూరి తాతారావు, బందెల ఆనంద్ గోపి కృష్ణ, ఆకుల సత్య సాయి బాబా, బందెల ఈశ్వర్రావు, తదితర గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జే.డీ.ఫౌండేషన్ అన్నవరప్పాడు శాఖ సభ్యులు పొప్పొప్పు కృష్ణ మూర్తి, కోటిపల్లి రామకృష్ణ, బోలిశెట్టి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణం








ఆంధ్రప్రభ





## ఆర్.కండ్రికలో ఏరువాక పున్నమి

**పెరవలి, ఆంధ్రప్రభ :** పెరవలి మండలం ఖండవల్లి గ్రామానికి మూడు కిలో మీటర్ల దూరంలోని ఆర్.కండ్రిక గ్రామంలో సోమవారం ఏరువాక పున్నమి కార్యక్రమం జేడీ ఫౌండేషన్ అన్నవరప్పాడు శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని కొందరు రైతులు వారి నాగళ్ళకు, ఎద్దులకు, పుడమి తల్లికి పసుపు, కుంకుమలతో పూజలు జరిపారు. జేడీ ఫౌండేషన్ అధినేత వివి.లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు గోదావరి జిల్లాల్లో ఏరువాక సాంప్రదాయం కనుమరుగు కాకుండా తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామాల్లో రైతులతో నిర్వహించాలని ఆయన ఇచ్చిన సందేశంతో అన్నవరప్పాడు జేడీ ఫౌండేషన్ కన్వీనర్ పొప్పొప్పు వెంకటనాగేశ్వరరావు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు సంతోషంతో ఏరువాక కార్యక్రమం కనుమరుగు కాకుండా జేడీ లక్ష్మీనారాయణ స్ఫూర్తి, ఆదేశంతో మరలా గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఫౌండేషన్ కృషి అభినందనీయమని రైతులు పేర్కొన్నారు. అనంతరం రైతులకు పంచె, కండువాలు అందజేసి, సత్కరించారు. జేడీ ఫౌండేషన్ కన్వీనర్ పొప్పొప్పు వెంకటనాగేశ్వరరావు (అబ్బులు), పొప్పొప్పు కృష్ణమూర్తి, కోటిపల్లి రామకృష్ణ, బి.ప్రకాష్, పిండి సూర్యనా రాయణ, పొప్పొప్పు శివ, రైతులు బందెల సుబ్బయ్య, జి.రాము, కానూరి తాతారావు, కానూరి ఆంజనేయులు, అనంతగోపీకృష్ణ, ఆకుల సత్యసాయిబాబు పాల్గొన్నారు.


సూర్య
30 Jun 2026 - Page 9


## ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతులకు జే.డీ.ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం



పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి మండలం అన్నవరప్పాడు జే.డీ. ఫౌండేషన్ శాఖ ఆధ్వర్య ంలో, జే.డీ. ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాజీ సీబీఐ జేడీ వి.వి. లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు 8వ సంవత్సరం ఏరువాక పౌర్ణమి వేడుకలను పురస్క రించుకుని పశ్చిమ గోదావరి జిల్లా ఇరగవరం మండలం ఆర్. ఖండ్రిక గ్రామంలో జూన్ 29వ తేదీ సోమవారం రైతులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు వస్త్రా లు, స్వీట్ బాక్సులు అందజేసి వారి సేవలను కొనియాడారు. ఏరు వాక పౌర్ణమి సందర్భంగా రైతులు నాగలి, పశువులకు పూజలు నిర్వహించే భారతీయ సంప్రదాయాన్ని గుర్తుచేస్తూ, రైతుల పట్ల గౌరవ భావాన్ని పెంపొందించడం, మన సంస్కృతి-సంప్రదా యాలను భావితరాలకు చేరవేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. జే.డీ. ఫౌండేషన్ చేపడుతున్న ఈ సేవా కార్యక్రమాలను రైతులు బందెల సుబ్బయ్య, గుద్దటి రాము, కానూరి ఆంజనేయులు, కానూరి తాతారావు, బందెల ఆనంద్ గోపీకృష్ణ, ఆకుల సత్యసాయి బాబా, బందెల ఈశ్వరరావుతో పాటు పలువురు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జే.డీ. ఫౌండేషన్ అన్నవరప్పాడు శాఖ సభ్యులు పొప్పొప్పు కృష్ణమూర్తి, కోటిపల్లి రామకృష్ణ, బోలిశెట్టి ప్రకాష్ తదితరులు

## జే.డీ.ఫౌండేషన్ అన్నవరప్పాడు శాఖ ఆధ్వర్యంలో రైతు పూజోత్సవం

విద్యాదానం

# విలువల బడి

జెడి ఫౌండేషన్
JD FOUNDATION
VISAKHAPATNAM
Phone : 9441517259
పర్యావరణ పరిరక్షణ సమాజ శ్రేయస్సు

గత సంవత్సర కాలంగా ప్రభుత్వ విద్యార్థులకు పాఠశాల అనంతరం విలువలతో కూడిన విధ్యను నేర్పుతూ ఉభయ తెలుగురాష్ట్రాలలోని విద్యార్థులను ఆదర్శవంతమైన పౌరులుగా తీర్చిదిద్దటంలో ముఖ్య భూమిక పోషిస్తున్న జేడీ ఫౌండేషన్ వారి ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ "విలువల బడి".




విలువల బడి, నారక్కపేట, తెలంగాణ

విద్యాదానం

# విలువల బడి








విలువల బడి,
యడవల్లి
తెలంగాణా





విద్యాదానం

# విలువల బడి

జెడి ఫౌండేషన్
JD FOUNDATION
VISAKHAPATNAM
Phone : 9441517259
పర్యావరణ పరిరక్షణ సమాజ శ్రేయస్సు





విలువల బడి,
ఏనుగల్లు
తెలంగాణా



విద్యాదానం

# విలువల బడి








విలువల బడి,
గుర్రాలపాలెం
(విశాఖపట్నం)

Vision.

The primary aim of bringing a change in the lives of the people with those who can contribute apart from identifying and committed towards possible development goals

Mission.

The precise goal in bringing together like-minded souls. connecting bright spots and recognize social initiatives. so that together we can make this world a better place .

**FOR DONATION**

SCAN & PAY WITH ANY UPI APP

## TOGETHER WE CAN TRANSFORM

**ALL DONATIONS TO JD FOUNDATION ARE EXEMPTED TAX UNDER 80G**

Address.
201. Sravanthi Apartments
MLA Colony Road 12. Banjara Hills
Hyderabad 500034
Mobile. +91 95819 33369
Email. info@jdfoundation.in

Join for Development
Bringing like minded together.. !

JD Foundation Bank Account
Account No 918020069831801
AXIS BANK. MLA Colony
Hyderabad
IFSC Cod. UTIB0003774

/www.fb.com/jdfoundationhyd www.jdfoundation.in